


# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

సంప్రదించండి...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 281 | జూన్ 8 సోమవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-






**నల్లబెల్లి, మన దునియా ప్రతినిధి: జూన్ 07**

నల్లబెల్లి మండలంలోని బొల్లోనిపల్లి గ్రామంలో గుర్తుతెలియని దుండగులు రైతు పొలంలోని వరి కొయ్యలకు నిప్పంటించడంతో భారీ నష్టం సంభవించింది. ఈ ఘటనలో వరి కొయ్యలతో పాటు వ్యవసాయ అవసరాలకు వినియోగిస్తున్న పైపులు, బోరు స్టార్టర్లు, విద్యుత్ వైర్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో రైతుకు సుమారు రూ.6 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పంట కోత అనంతరం భద్రపరిచిన వరి కొయ్యలు అగ్నికి ఆహుతి కావడంతో రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. అగ్ని ప్రమాదం ఉద్దేశపూర్వకంగానే జరిగి ఉండొచ్చని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటన సమాచారం అందుకున్న స్థానికులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే భారీ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. వరి కొయ్యలతో పాటు సాగునీటి వ్యవస్థకు సంబంధించిన పరికరాలు కాలిపోవడంతో రైతు మరింత నష్టపోయాడు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించాలని, నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతుకు తగిన నష్టపరిహారం అందించాలని గ్రామస్థులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఘటనకు పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కష్టపడి పండించిన పంటకు సంబంధించిన సామగ్రి కళ్లముందే బూడిద కావడంతో రైతు కుటుంబం తీవ్ర ఆవేదనలో మునిగిపోయింది. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతుకు అండగా నిలవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆర్ఆర్ఆర్ ఎందుకు ఆగుతోంది.. కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలి: సీఎం రేవంత్‌రెడ్డి

**మన దునియా,హైదరాబాద్:జూన్ 07**

మహిళల ఆశీర్వాదంతోనే ఈ స్థాయికి ఎదిగానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కొడంగల్‌లో ఓడినా తనను మల్కాజ్‌గిరి ఎంపీగా గెలిపించారని ప్రస్తావించారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం అంటే మినీ భారత్ అని అభివర్ణించారు. ఈరోజు ఆదివారం ఉప్పల్ భగాయత్ లే అవుట్‌లో రూ.1511 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ సలహా దారు వి.హనుమంతరావు,




(మిగతా 2వ పేజీలో..)

## నన్ను ఎవరూ ఎంపీ పదవికి రాజీనామా చేయమనలేదు: యూసఫ్ పఠాన్

**మన దునియా,బహరాంపూర్: జూన్ 07**

టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోసం తాను ఎంపీ పదవికి రాజీనామా చేయాలని అభ్యర్థనలు వచ్చినట్టు మీడియాలో కథనాలు రావడంపై యూసఫ్ పఠాన్ శనివారం స్పందించారు. మమతా బెనర్జీతో సహా పార్టీ

(మిగతా 2వ పేజీలో..)




## తమిళనాడులో విద్యార్థుల భవిష్యత్తుకు సరికొత్త బాట.. ప్రైవేట్ స్కూల్ ఫీజుల దోపిడీకి బ్రేక్ వేస్తూ విద్యార్థుల ఆరోగ్యం కోసం సీఎం విజయ్ సంచలన నిర్ణయం!

**మన దునియా తమిళనాడు,చెన్నై:జూన్ 07.**

తమిళనాడు రాజకీయ ముఖచిత్రంలో సరికొత్త శకం నడుస్తోంది. ప్రజల అవసరాలను గుర్తిస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. తమిళనాడులో నూతనంగా బాధ్యతలు చేపట్టిన విజయ్ ప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఇష్టారాజ్యంగా పెరుగుతున్న ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేసేలా సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం, ఇప్పుడు విద్యార్థుల శారీరక, మానసిక వికాసం కోసం మరొక చారిత్రాత్మకమైన సంస్కరణను తెరపైకి తెచ్చింది.




(మిగతా 2వ పేజీలో..)

## నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను.. సీఎంకి కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

**మన దునియా,హైదరాబాద్:జూన్ 07**

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అంశం మీద ఎక్కడ చర్చ పెడదామో చెప్పాలని సవాల్ విసిరారు. ఆయన తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని హెచ్చరించారు. పొలిమేరకు రాకుండా తనను ఆపేటోడు ఇంకా తెలంగాణలో పుట్టలేదని చెప్పుకొచ్చారు. ఈరోజు (ఆదివారం) హైదరాబాద్ బీజేపీ ప్రధాన కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## నన్ను ఎవరూ ఎంపీ పదవికి రాజీనామా చేయమనలేదు: యూసఫ్ పఠాన్

(మొదటి పేజీ తరువాయి)

నేతలు ఎవరూ తనను ఎంపీ సీటుకు రాజీనామా చేయమని కోరలేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో మీడియాలో వచ్చిన వార్తలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ లోక్‌సభ ఎంపీగా ఎన్నికవ్వాలని భావిస్తున్నట్టు ఇటీవల మీడియాలో వార్తలు వెలువడ్డ విషయం తెలిసిందే. ఇందుకోసం యూసఫ్ పఠాన్‌తో రాజీనామా చేయించి ఆ తరువాత ఉపఎన్నికలో మాజీ సీఎం మమత పోటీ చేసేలా ప్లాన్ జరుగుతున్నట్టు కథనాలు వెలువడ్డాయి. మమతా బెనర్జీ తరఫున మాజీ క్రికెటర్ సౌరవ్ గంగూలీ యూసఫ్‌తో సంప్రదింపులు జరిపినట్టు కూడా స్థానిక మీడియాలో వార్తలు వెలుగు చూడటంతో కలకలం రేగింది.ఈ వార్తలపై సౌరవ్ గంగూలీ కూడా స్పందించారు. ఆ కథనాల్లో అసలేమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. మీడియా కథనాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వదంతుల ఆధారంగా కథనాలను ప్రచురించవద్దని హితవు పలికారు. వాస్తవాలను ముందుగా నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక ప్రకటనను విడుదల చేశారు.ఈ వార్తలకు చెక్ పెట్టేందుకు స్వయంగా యూసఫ్ పఠాన్ రంగంలోకి దిగారు. సోషల్ మీడియాలో వీడియో రిలీజ్ చేశారు. రాజీనామా అంశాన్ని టీఎంసీ అధినేత్రి ఎన్నడూ తన వద్ద ప్రస్తావించలేదని అన్నారు. తమ చివరి సమావేశంలో కూడా ఈ ప్రస్తావన రాలేదని తేల్చి చెప్పారు. ఈ విషయంలో ఎలాంటి అధికారిక ప్రకటనలూ లేకపోయినా చర్చ జరుగుతుండటం విచారకరమని అన్నారు. యూసఫ్ పఠాన్ ప్రస్తుతం బహరాంపూర్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం తెలిసిందే..

## నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను.. సీఎంకి కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్


(మొదటి పేజీ తరువాయి)

తన పుట్టుక, చావు రెండు బీజేపీలోనే ఉంటాయని తెలిపారు. తానెంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి ఎంత రెచ్చగొట్టిన తాను తొందరపడనని అన్నారు. అన్నింటికి సమయమే సమాధానం చెబుతోందని పేర్కొన్నారు. ఆయన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ముందుగా అమలు చేసి తర్వాత తన గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. దళితులు, బీసీలు రేవంత్‌రెడ్డి ఇంటికి వచ్చి ధర్నాలు చేస్తారని కిషన్‌రెడ్డి హెచ్చరించారు..

## జూన్ 15 నుంచి తెలంగాణలో పాఠశాలలు పునఃప్రారంభం

**మన దునియా,హైదరాబాద్:జూన్ 07**

వేసవి సెలవుల అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు జూన్ 15 నుంచి పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. వాస్తవానికి జూన్ 12న పాఠశాలలు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ, పరిపాలనా మరియు విద్యా పరమైన కారణాలను పరిగణనలోకి తీసుకుని ప్రారంభ తేదీని జూన్ 15కు మార్చినట్లు అధికారులు వెల్లడించారు.జూన్ 12న పాఠశాలలు తెరిచిన వెంటనే జూన్ 13న రెండో శనివారం, జూన్ 14న ఆదివారం సెలవులు రావడంతో విద్యా కార్యక్రమాల నిర్వహణలో అంతరాయం కలిగే అవకాశం ఉందని ప్రభుత్వం భావించింది. ఒకరోజు మాత్రమే తరగతులు నిర్వహించి వరుస సెలవులు ఇవ్వడం విద్యార్థులు, ఉపాధ్యాయులకు అసౌకర్యంగా మారుతుందనే అభిప్రాయంతో ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో సోమవారం అయిన జూన్ 15 నుంచే కొత్త విద్యా సంవత్సరాన్ని ప్రారంభించాలని నిర్ణయించింది.పాఠశాలల పునఃప్రారంభానికి ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని విద్యాశాఖ జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించింది.అలాగే కొత్త విద్యా సంవత్సరంలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం, డ్రాప్‌అవుట్‌లను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం, విద్యా ప్రమాణాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించింది. పాఠశాలల ప్రారంభం సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల్లో ఉత్సాహం నెలకొంది.జూన్ 15 నుంచి తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలలు మళ్లీ విద్యార్థుల సందడితో కళకళలాడనున్నాయి. కొత్త విద్యా సంవత్సరం సాఫీగా, సమర్థవంతంగా ప్రారంభమయ్యేలా విద్యాశాఖ అన్ని చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.




## తమిళనాడులో విద్యార్థుల భవిష్యత్తుకు సరికొత్త బాట.. ప్రైవేట్ స్కూల్ ఫీజుల దోపిడీకి బ్రేక్ వేస్తూ విద్యార్థుల ఆరోగ్యం కోసం సీఎం విజయ్ సంచలన నిర్ణయం!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు గల విద్యార్థులందరికీ శారీరక విద్యను విధిగా అమలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. నేటి ఆధునిక కాలంలో పుస్తకాల మోతతో, ర్యాంకుల వేటలో నలిగిపోతున్న బాల్యానికి ఈ నిర్ణయం సరికొత్త ఊపిరి పోస్తుందని చెప్పవచ్చు. చదువుతో పాటు ఆరోగ్యం కూడా సమానంగా ముఖ్యమని భావించిన ముఖ్యమంత్రి విజయ్, ఈ కొత్త పాలసీ ద్వారా విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీయడానికి బలమైన పునాది వేశారు.అయితే, ఈ నిర్ణయం వెనుక ఉన్న సుదీర్ఘమైన వ్యూహాన్ని పరిశీలిస్తే తమిళనాడు ప్రభుత్వం కేవలం మార్కుల కోసమే విద్య అన్న సంప్రదాయ ధోరణిని పూర్తిగా మార్చేయాలని సంకల్పించినట్లు స్పష్టమవుతోంది. ప్రస్తుత డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్‌లు, ఆన్‌లైన్ గేమ్‌లకు బానిసలై శారీరక శ్రమను మరిచిపోతున్న నేటి తరాన్ని మైదానాల వైపు నడిపించడం చాలా అవసరంగా మారింది. ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించిన విద్యాశాఖ, 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ప్రతిరోజూ క్రీడలు లేదా శారీరక శ్రమకు సంబంధించిన పీరియడ్‌ను ఖచ్చితంగా కేటాయించాలని స్పష్టం చేసింది. దీనివల్ల విద్యార్థుల్లో స్థూలకాయం, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు తగ్గి, వారిలో ఏకాగ్రత పెరుగుతుందని నిపుణులు సైతం ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా బోర్డు పరీక్షలకు సిద్ధమయ్యే ఉన్నత తరగతుల విద్యార్థులకు సైతం ఈ ఫిజికల్ ఎడ్యుకేషన్ మినహాయింపు లేదని ప్రకటించడం ద్వారా అందరికీ సమాన ప్రాధాన్యత కల్పించారు. ఒకపక్క కార్పొరేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్టం చేస్తూనే, మరోపక్క ఇలాంటి వినూత్న విద్యా విధానాన్ని తీసుకురావడం నిజంగా హర్షణీయమైన విషయంగా చెప్పాలి.ఇంకా, ఈ నూతన విద్యా సంస్కరణల పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అత్యంత సానుకూల స్పందన వ్యక్తమవుతోంది. మధ్యతరగతి, పేద కుటుంబాలకు భారంగా మారిన ప్రైవేట్ స్కూల్ ఫీజుల వ్యవహారంలో విజయ్ ప్రభుత్వం తీసుకున్న కఠిన నిర్ణయం ఇప్పటికే దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఫీజుల నియంత్రణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి, నిబంధనలు ఉల్లంఘించే యాజమాన్యాలపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం ద్వారా సామాన్య ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచింది. ఆ సంచలనం మరువక ముందే, ఇప్పుడు ప్రతి స్కూల్లో ఆట స్థలాలు ఉండాలని, శారీరక ఉపాధ్యాయులను నియమించాలని నిబంధనలు పెట్టడం విద్యా రంగంలో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది. కేవలం క్లాస్ రూమ్‌లకే పరిమితం కాకుండా క్రీడా రంగానికి కూడా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తమిళనాడు విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశం లభిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేస్తూ, ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ఈ ఫిజికల్ ఎడ్యుకేషన్ క్లాసులను నిర్వహించేందుకు ప్రత్యేక నిధులను కూడా ప్రభుత్వం సిద్ధం చేస్తోంది. ఇక, పొరుగు రాష్ట్రాల్లో కూడా ఇలాంటి విద్యా విధానాన్ని అమలు చేయాలనే డిమాండ్లు ఇప్పుడిప్పుడే వినిపిస్తున్నాయి. ఒక విద్యార్థి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం సాధించాలంటే కేవలం పుస్తక జ్ఞానం మాత్రమే సరిపోదు, సమాజంలో ఎలా నడుచుకోవాలి, ఓటమిని ఎలా తట్టుకోవాలి అనే విషయాలు క్రీడల ద్వారానే అలవడతాయి. విజయ్ ప్రభుత్వం తీసుకున్న ఈ రెండు నిర్ణయాలు కూడా ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఫీజుల భారం తగ్గిస్తూ, నాణ్యమైన శారీరక విద్యను అందించడం ద్వారా విద్యను వ్యాపార కోణం నుంచి కాకుండా సామాజిక బాధ్యతగా మార్చడమే ఈ ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ నిర్ణయాల ఫలితాలు విద్యా రంగంలో అద్భుతమైన మార్పులను తీసుకువస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు తమిళనాడు విద్యా వ్యవస్థను దేశంలోనే ఆదర్శంగా నిలబెట్టేలా చేస్తున్నాయి.

## ఆర్‌ఆర్‌ఆర్ ఎందుకు ఆగుతోంది.. కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలి: సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, గణేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

**హైదరాబాద్ ఇంటర్నేషనల్ సిటీగా మారుతుంది..**


కేసీఆర్ హయాంలో సహకారం అందించకపోవడంతో మల్కాజ్‌గిరి ఎంపీగా.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పుడు సీఎంగా మల్కాజ్‌గిరి అభివృద్ధిపై దృష్టిపెట్టానని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తే.. హైదరాబాద్ ఇంటర్నేషనల్ సిటీగా మారుతుందని తెలిపారు. ా== లోపల రూ. 1.30 కోట్ల జనాభా ఉందని చెప్పారు. పరిపాలనా సౌలభ్యం కోసమే మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే మూడు మున్సిపల్ కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**మూసీ మురికివల్లే ఉప్పల్ విలువ పడిపోయింది..**

హైదరాబాద్‌లో పరిపాలనా వికేంద్రీకరణ జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు.. ఇప్పుడు అభివృద్ధిపైనే దృష్టి పెడతామని స్పష్టం చేశారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బండారు రాజిరెడ్డి పేరు పెట్టామని ప్రస్తావించారు. పార్టీలు చూస్తే ఆ రకమైన నిర్ణయం తీసుకునేవాళ్లమా..? అని ప్రశ్నించారు. గుజరాత్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్ కట్టుకున్నారని చెప్పుకొచ్చారు. తాము మూసీ ప్రక్షాళన చేసుకుంటామంటే అడ్డుపడుతున్నారని ధ్వజమెత్తారు. మూసీ మురికివల్లే ఉప్పల్ విలువ పడిపోయిందని తెలిపారు. మూసీ కాలుష్యం నల్గొండ ప్రజలను కాటేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మూసీ ప్రక్షాళనకు అనుమతులు తీసుకొస్తారా..?, లేదా,,? అని నిలదీశారు.

**మెట్రో విస్తరణ జరగాలా? వద్దా?..**

భాగ్యనగరంలో మెట్రో విస్తరణ జరగాలా..? , వద్దా..? ఆలోచించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని అనుమతులు వచ్చాక ఇక్కడున్న కేంద్రమంత్రి ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఎందుకు ఆగుతోంది.. కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని నిలదీశారు. రాష్ట్రంలో పండించిన ధాన్యం మొత్తాన్ని కొనాల్సిన.. బాధ్యత కేంద్రానికి, కిషన్‌రెడ్డికి లేదా..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ నెల 15వ తేదీ తర్వాత కేంద్రంపై తమ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ చెప్పినట్లుగా కిషన్‌రెడ్డి వింటారని బీజేపీ నేతలే చెబుతుంటారని విమర్శించారు. ఒక్కరోజైనా తనను వెంటబెట్టుకుని కేంద్రమంత్రులను కలిశారా..? అని ప్రశ్నించారు. అనుమతులు ఇవ్వొద్దనే మహారాష్ట్ర సీఎం.. తనను కలవకుండా తప్పించుకుని తిరుగుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు..




మన దునియా
RNI Number
మన అక్షరం – మన ప్రపంచం

జూన్ | సోమవారం | 8 | 2026



# ఘనంగా పంచాయతీ కార్యదర్శి మేక లావణ్యకు వీడ్కోలు

**ఖానాపూర్ ఆర్సి మన దునియా, జూన్; 07.**

మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా గత ఏడు సంవత్సరాలుగా సేవలందించిన మేక లావణ్యకు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఆదివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె సేవలను కొనియాడుతూ సన్మానించారు. ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, మేక లావణ్య గ్రామాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేశారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేశారని పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, పచ్చదనం పెంపొందించడం, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. గ్రామస్థులు మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఓర్పుతో విని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. అధికారిగా మాత్రమే కాకుండా గ్రామ కుటుంబ సభ్యురాలిగా మెలిగారని, ఆమె సేవలను తిమ్మాపూర్ గ్రామ ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా మేక లావణ్యను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తన పదవీకాలంలో సహకరించిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అధికారులు, గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తిమ్మాపూర్ గ్రామంతో తనకు ప్రత్యేక అనుబంధం ఏర్పడిందని, ఇక్కడి ప్రజల ప్రేమాభిమానాలను ఎప్పటికీ మరువలేనని భావోద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నీ బ్లాక్మెయిల్ దందాలు మానుకో..!

**నా చరిత్ర పక్కన పెట్టు.. నీ చరిత్ర చెప్పమంటావా..**

**కొందుర్గు కాంగ్రెస్ సీనియర్ నేత కృష్ణారెడ్డి ఆగ్రహం..**

**ఛానల్ ను అడ్డంగా పెట్టుకుని నువ్వు చేసే దందాలు నాకు తెలియవా..?**

**మార్కెట్ చైర్మన్ భర్తనే.. అయితే ఏంటి..?**

**మర్డర్లు చేశామా.. మానభంగాలు చేశామా..?**

**ఛానల్ చేతిలో ఉందని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తావా..?**

**నేను ఆట మొదలు పెడితే తట్టుకోలేవు..**

**ఓ ఛానల్ రిపోర్టర్ కు కొందుర్గు కాంగ్రెస్ సీనియర్ నేత కృష్ణారెడ్డి వార్నింగ్..**



**మన దునియా,షాద్ నగర్:జాన్ 07**

పొద్దున లేస్తే ఎవరో ఒకరిని బ్లాక్మెయిల్ చేస్తుంటావ్.. భూ దందాలు చేస్తుంటావు.. ప్లాట్లను ఆక్రమిస్తుంటావు.. అడ్డు, అదుపు లేకుండా అడ్డంగా దోచుకునే నువ్వు..నా గురించి మాట్లాడతావా..? అవును.. మార్కెట్ చైర్మన్ భర్తనే.. అయితే ఏంటి..? నీలా నేను తెగించి రంగంలోకి దిగితే తట్టుకోలేవు.. నేను నీలా చానెల్ తీసుకొని మెడలో వేసుకొని లోగో పెట్టుకొని రమ్మంటావా..? అంటూ ఓ ఛానల్ రిపోర్టర్ ను కాంగ్రెస్ సీనియర్ నేత, షాద్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన భర్త కృష్ణారెడ్డి ఘాటుగా హెచ్చరించారు. కొందుర్గు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓ చానల్ విలేకరి మార్కెట్ చైర్మన్ భర్త అంటూ మాటిమాటికి తనను టార్గెట్ చేసి తప్పుడు కథనాలు రాస్తున్నాడని, మార్కెట్ చైర్మన్ భర్తని కాబట్టి దాన్ని చెప్పుకుంటే తప్పేమిటి అని ప్రశ్నించారు. మార్కెట్ చైర్మన్ భర్తగా తాను చేసిన నేరం ఏమిటని ప్రశ్నించారు.. మర్డర్లు చేశానా..? మానభంగాలు చేశానా..? దోపిడీలు చేశానా?.. అని తీవ్ర స్వరంతో విరుచుకుపడ్డారు. తనపై దుష్ప్రచారం చేస్తున్న సదరు ఛానల్ రిపోర్టర్ చరిత్ర మొత్తం తనకు తెలుసని భూకబ్జాలు, ఆక్రమణలు, బ్లాక్మెయిల్ దందాలతో బతుకుతూ తన మీద దుష్ప్రచారం చేయడం హాస్యాస్పదమని అన్నారు. జర్నలిస్టు అయినంత మాత్రాన ఏది పడితే అది రాస్తావా..? ఓ పద్ధతి అంటూ ఉండదా..? అయితే నేను కూడా ఒక ఛానల్ పెట్టుకుని నీ చరిత్ర మొత్తం బయట పెట్టమంటావా అని ప్రశ్నించారు. సదరు జర్నలిస్టు తండ్రికి ఇబ్బందులు ఉంటే తాను ఎన్నోసార్లు ఆర్థికంగా సాయం చేశాను.. అది గుర్తులేదా..? చివరికి నీ పెళ్లికి కూడా ఆర్థిక సాయం చేసింది నేనే కదా అని ప్రశ్నించారు. నన్ను ఇలాగే టార్గెట్ చేస్తే నేను కూడా నీ వెంట పడతా.. అప్పుడు నువ్వు తట్టుకోలేవు.. ఇకనైనా చిల్లర చేతలు మానుకో అంటూ హెచ్చరించారు. నేను చైర్మన్ మొగుడినే.. ఎవరికి భయపడే వ్యక్తిని కాదు అంటూ స్పష్టం చేశారు. నిజంగా నేనేదైనా కుంభకోణం చేసి ఉంటే వెంటనే బయట పెట్టాలని సవాలు విసిరారు. ఇలాంటి పిచ్చి పనులుకృష్ణారెడ్డి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కృష్ణారెడ్డి హెచ్చరించారు.

హోదా ఉంటేనే వెళ్లాలా..?

గృహప్రవేశాలకు ఎలాంటి హోదా లేకుండా వెళుతున్నాను అంటూ ఓ చానల్లో పిచ్చిరాతలు రాస్తున్నారని, తెలిసిన వాళ్ళ ఇళ్లలో గృహప్రవేశాలు జరిగినప్పుడు హోదా ఉంటేనే వెళ్లాలా.. అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఒకవైపు కొందరు మండలాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశంతో వంతెనలు మంజూరు చేసింది, ఏకీకృత పాఠశాల నిర్మాణం అవుతుంది, ఇందిరమ్మ ఇండ్లు పెద్ద ఎత్తున ఇస్తున్నాం, రహదారులు కడుతున్నాం.. ఇలా ప్రగతి వైపు పరిగెడుతుంటే ఇలాంటి పిచ్చిపిచ్చి ప్రకటనలతో సమయం వృధా చేస్తున్నారు తప్ప దీని వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని స్పష్టం చేశారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ప్రజలకు చిప్ప చేతికి ఇచ్చాడని, కాంగ్రెస్ పార్టీ వచ్చాకే అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మాజీ జెడ్పిటిసి దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి తదితరులు ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# చలివేంద్రంలో పెరుగన్నం పంపిణీ చేసిన : బండి సదానందం యాదవ్

**మన దునియా, జూన్ 07,మంచిర్యాల**

మందమర్రి పట్టణంలోయి అఖిలభారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ ఆధ్వర్యంలో స్వర్గీయ కాకా వెంకటస్వామి,కలవతమ్మ, జ్ఞాపకార్థం విజయవంతంగా 70 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా,చలివేంద్రంలో ఆదివారం నాడు పెరుగన్నం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు బత్తుల తిరుపతి మాట్లాడుతూ పాత బస్టాండ్,లో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని విజయవంతంగా 70 రోజులు పూర్తి చేసుకున్నారని పేదల పెన్నిధిగా పేద ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతూ బీద ప్రజల కోసం పనిచేస్తున్న ఏకైక నాయకుడు బండి సదానందం యాదవ్ అని ఆయన అన్నారు. నిరుపేదలకు అండగా పేదవారి పెళ్లిళ్లకు పెద్దన్నగా ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం చేస్తూ ఎంతోమందికి సహాయం చేస్తున్నాడని బండి సదానందం యాదవ్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మంత్రి వివేక వెంకటస్వామి,ఎంపీ వంశీకృష్ణ ఆశీర్వాదం ఉండాలని వారి ఆశీస్సులతో ప్రజలకు మరింత సేవ చేయడానికి ముందుంటారని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు తిరుపతి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మేకల రాజన్న,నాగుల దుర్గయ్య, సత్తన్న, వడ్ల రాజన్న, తోటరాజు,గంగుల వీరేశం,తదితరులు, పాల్గొన్నారు.







# జిల్లాస్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలు ఘనంగా ప్రారంభం

**మన దునియా, జూన్ 7: మంచిర్యాల**



మందమర్రి పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో ఆదివారం జిల్లాస్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంత్ రెడ్డి భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కల రమేష్ ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 100 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలలో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులు ఈ నెల 14న హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలకు ఎంపిక కాబోతున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, పెన్కాక్ సిలాట్ కేంద్ర ప్రభుత్వం గుర్తించిన క్రీడలలో ఒకటని తెలిపారు. ఈ క్రీడలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే కొన్ని ఉద్యోగాల్లో రిజర్వేషన్ అవకాశాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్కాక్ సిలాట్ జిల్లా అధ్యక్షుడు పోచంపల్లి వెంకటేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రంగు శ్రీనివాస్, కోశాధికారి మెయిన్, ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, మాస్టర్స్ రంగ రమేష్, రమేష్ రాజా, జెట్టి కృష్ణ, కుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాపూర్,డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు. పలువురిపై కేసులు నమోదు

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**



రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా కమలాపూర్ పోలీసులు ఆదివారం వంగపల్లి గ్రామ శివారులో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. కమలాపూర్ సీఐ నవీన్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న పలువురిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాహనదారులతో పాటు ఇతర ప్రయాణికుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం, ప్రమాదాలను తగ్గించడమే డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపవద్దని సూచించారు. పోలీసుల తనిఖీలకు ప్రజలు సహకరించాలని కోరారు.

# తెలంగాణలో పాఠశాలల పునఃప్రారంభం జూన్ 15కు వాయిదా

**మన దునియా**




తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పునఃప్రారంభాన్ని ప్రభుత్వం మూడు రోజుల పాటు వాయిదా వేసింది. తొలుత జూన్ 12న ప్రారంభం కావాల్సిన పాఠశాలలు ఇప్పుడు జూన్ 15 నుంచి ప్రారంభం కానున్నాయి. జూన్ 13 రెండో శనివారం, జూన్ 14 ఆదివారం కావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, ఐఏఎస్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కోల్పోయిన విద్యా సమయాన్ని భర్తీ చేసేందుకు జూలై 11 (రెండో శనివారం)ను సాధారణ పనిదినంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ ఆదేశాలు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వర్తిస్తాయని స్పష్టం చేశారు.

# అవయవదానంపై అవగాహన పెంచాలి: డీజీపీ సీవీ ఆనంద్

**మన దునియా,హైదరాబాద్:జాన్ 07**





తెలంగాణ : ప్రపంచ అవయవ మార్పిడి దినోత్సవాన్ని పురస్కరించుకొని హయత్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో డీజీపీ సీవీ ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అవయవదానం ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని, సమాజంలో అవయవదానంపై మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో ఆస్పత్రుల సీఈవో తేజస్వి రావు కూడా పాల్గొన్నారు. అవయవదానం అనేది ఒక వ్యక్తి అందించగలిగే గొప్ప బహుమతి అని, అవయవాల అవసరానికి, లభ్యతకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు మరిన్ని కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

# ఏపీని చుట్టేసిన రుతుపవనాలు.. తెలంగాణలోకి..

**మన దునియా,హైదరాబాద్:జూన్ 07**



నైరుతి రుతుపవనాలు దేశవ్యాప్తంగా చురుగ్గా కదులుతున్నాయి. శనివారం నాటికి మరింత వేగవంతమైన రుతుపవనాలు.. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లోని మరికొన్ని ప్రాంతాలకు విజయవంతంగా విస్తరించాయి.భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం.. ఇప్పటికే గోవా మొత్తం, తమిళనాడులోని మెజారిటీ ప్రాంతాలను ఇవి కప్పివేశాయి. అరేబియా సముద్రంలోని పశ్చిమ-మధ్య, తూర్పు-మధ్య ప్రాంతాలు, కర్ణాటక సహా బంగాళాఖాతంలో మెజారిటీ భాగం రుతుపవనాల ఆధీనంలోకి వచ్చింది. ఈశాన్య రాష్ట్రాలైన మిజోరం, మణిపూర్‌లలోకి కూడా ఇవి ప్రవేశించడంతో రుతుపవనాలు ఉత్తర దిశగా స్థిరంగా, ఆశాజనకంగా సాగుతున్నట్లు స్పష్టమవుతోంది.

**రెండు రోజుల్లో తెలంగాణకు విస్తరణ..**

రాబోయే రెండు మూడు రోజుల్లో రుతుపవనాలు మరింత వేగం పుంజుకోనున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని మిగిలిన ప్రాంతాలతో పాటు తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటకలోని మరిన్ని ప్రాంతాలకు ఇవి విస్తరించేందుకు పూర్తి అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఐఎండీ పేర్కొంది. ఆ తర్వాత నాలుగైదు రోజుల్లో ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఉప-హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, ఈశాన్య భారతంలోని ఇతర రాష్ట్రాలకు కూడా రుతుపవనాలు చేరుకోనున్నాయి. గడిచిన 48 గంటల్లో కేరళ, కర్ణాటక తీరప్రాంతం, మేఘాలయ, ఒడిశా, బీహార్, అండమాన్ నికోబార్ దీవులలో అతి భారీ వర్షాలు నమోదయ్యాయి.

**నైరుతి రుతుపవనాలకు లైన్ క్లియర్! బంగాళాఖాతంలో అల్పపీడనం**

**ఈశాన్యంలో జలప్రళయం.. ఐఎండీ హెచ్చరికలు**

వచ్చే వారం రోజుల్లో దక్షిణ రాష్ట్రాలతో పాటు ఈశాన్య భారతంలో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. ముఖ్యంగా కేరళ, మహారాష్ట్ర తీర ప్రాంతం, అంతర్గత కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరిలలో వరద ముప్పు పొంచి ఉంది. ఇక ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలలో జూన్ 12 వరకు విస్తృతంగా కుంభవృష్టి కురిసే అవకాశం ఉంది. తీవ్ర వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, నగరాల్లో ట్రాఫిక్ అంతరాయాలు, కొండ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉందని ఐఎండీ హెచ్చరించింది. సముద్రం అల్లకల్లోలంగా మారే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు.

**ఉత్తరాదిని వణికిస్తున్న ఎండలు.. ఢిల్లీలో రెడ్ అలర్ట్!**

దక్షిణ, తూర్పు ప్రాంతాలు వర్షాలతో చల్లబడుతుంటే.. వాయువ్య, మధ్య భారతంలోని కొన్ని ప్రాంతాలు మాత్రం ఇంకా నిప్పుల గుండంలా మండుతూనే ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీతో పాటు పంజాబ్, రాజస్థాన్, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో వచ్చే వారం రోజుల్లో తీవ్రమైన వేడిగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. రుతుపవనాల రాక ఆలస్యమయ్యే ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు ఎండల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్న సమయాల్లో బయటకు రావద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# శ్రీశైలం డ్యామ్ దగ్గర 5కి.మీల భారీ ట్రాఫిక్.. అంతా ఆ బస్సు వల్లే!



**మన దునియా,శ్రీశైలం:జూన్ 07**

శ్రీశైలం డ్యామ్ దగ్గర 5 కిలోమీటర్ల మేరా భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. శ్రీశైలం జలాశయం మలుపు దగ్గర ఒక టూరిస్టర్ బస్సు బురదలో నిలిచిపోయింది. అది అటూ ఇటూ కదలట్లేదు. దాన్ని కదపడం కుదరట్లేదు.జలాశయం నుంచి అటువైపు దోమలపెంట చెక్ పోస్టు, ఇటువైపు సుండిపెంట వరకూ ట్రాఫిక్ జామ్ ఉంది. వాహనాలు ఎటూ కదల్లేని పరిస్థితి ఉంది.ఆ బస్సును పక్కకు జరిపితే తప్ప.. ట్రాఫిక్ క్లియర్ అవ్వదు. కానీ అది సాధ్యం కావట్లేదు. ఇటీవల అక్కడ కురిసిన వర్షాల వల్ల కొంత బురద ఏర్పడింది. ఇప్పుడు అక్కడేశ్రీశైలం డ్యామ్ దగ్గర అన్నీ మలుపులే ఉంటాయి. ఇటు తెలంగాణ, అటు ఏపీ.. రెండువైపులా.. ఘాట్ రోడ్డు నుంచి.. మలుపుల ద్వారా.. డ్యామ్ దగ్గరకు వాహనాలు వస్తాయి. డ్యామ్ పక్క నుంచి.. వెళ్తూ.. నదిపై ఉన్న వంతెనను దాటుతాయి. ఈ క్రమంలో.. రోడ్డు చిన్నగా ఉంటుంది. ఎక్కడైనా, ఏదైనా వాహనం ఆగితే, ఇక ఇబ్బందే. ఇప్పుడు అదే జరిగింది. దీని వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.ఆ బస్సును పక్కను తప్పించినా.. వెంటనే ట్రాఫిక్ క్లియర్ అవ్వదు. ఎందుకంటే రెండువైపులా వాహనదారులు తామే ముందు వెళ్లాలని దూకుడుగా ముందుకొస్తారు. దాంతో.. ఎటూ ప్లేస్ ఉండదు. దాంతో ట్రాఫిక్ సమస్య వెంటనే తొలిగే అవకాశం తక్కువ. పూర్తిగా ట్రాఫిక్ క్లియర్ అవ్వాలంటే.. రాత్రివరకూ పట్టే పరిస్థితులు ఉండగలవు. అందువల్ల శ్రీశైలం డ్యామ్ వైపుగా వెళ్లాలనుకునేవారు అప్రమత్తం అవ్వాలి.

# గోదావరి జలాలపై తెలంగాణకు అన్యాయం జరగనివ్వం: కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటాం -- హరీశ్‌రావు

**మన దునియా,హైదరాబాద్:జూన్ 07**




గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగనివ్వబోమని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టీ. హరీశ్‌రావు స్పష్టం చేశారు. గోదావరి--బనకచర్ల ప్రాజెక్టు అంశంపై బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన పోరాటం వల్లే ప్రభుత్వం స్పందించాల్సి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.మీడియాతో మాట్లాడిన హరీశ్‌రావు, తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం తమ పార్టీ నిరంతరం పోరాడుతోందన్నారు. ప్రభుత్వం సరైన సమాధానాలు ఇవ్వలేని పరిస్థితుల్లో వ్యక్తిగత విమర్శలకు దిగుతోందని ఆరోపించారు. తమపై విమర్శలు చేసినా, తెలంగాణ హక్కుల కోసం ప్రశ్నించడం ఆపబోమని స్పష్టం చేశారు.గతంలో కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, ప్రస్తుతం గోదావరి జలాల విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంటోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరిలో అదనపు జలాలు లేవని, అయినప్పటికీ వాటిని ఇతర ప్రాంతాలకు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కావేరి--గోదావరి నదుల అనుసంధానం పేరుతో పోలవరం నుంచి గోదావరి జలాలను తరలించేందుకు ప్రయత్నిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. నదుల అనుసంధానానికి తాము వ్యతిరేకం కాదని, అయితే తెలంగాణ ప్రయోజనాలు కాపాడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.ఇచ్చంపల్లి లేదా సమ్మక్క సాగర్ నుంచి నీటిని తరలించే ప్రతిపాదనను తాము ముందుంచామని, అలా చేస్తే తెలంగాణకు కూడా గోదావరి జలాలను వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. తెలంగాణకు కేటాయించిన నీటి వాటాను పూర్తిగా వినియోగించిన తర్వాతే ఇతర ప్రాంతాలకు నీటిని తరలించాలని, కావేరికి మళ్లించే నీటిలో తెలంగాణకు కూడా సముచిత వాటా ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు చెప్పారు.గోదావరి జలాల విషయంలో తెలంగాణ హక్కులను పరిరక్షించేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని టీ. హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# భీంపల్లి గ్రామంలో ప్రారంభమైన వార సంత







**మన దునియా ప్రతినిధి, కమలాపూర్:**

కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వార సంత ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి సంతను ప్రారంభించారు.ఇప్పటివరకు కూరగాయలు, నిత్యావసర వస్తువుల కొనుగోలు కోసం గ్రామ ప్రజలు సుమారు 10 కిలోమీటర్ల దూరంలోని పట్టణాలు, గ్రామాలకు వెళ్లాల్సి వచ్చేది. గ్రామంలోనే వార సంత అందుబాటులోకి రావడంతో మహిళలు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.సంతలో కూరగాయలు, పండ్లు, , ఇతర నిత్యావసర వస్తువులు విక్రయానికి ఉంచగా, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కొనుగోళ్లు చేశారు. వార సంతతో గ్రామ ప్రజలకు సమయం, రవాణా ఖర్చు ఆదా కావడంతో పాటు స్థానిక వ్యాపారులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని గ్రామ నాయకులు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ఈ సంత దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


# విలేకరిని బెదిరించిన ఇద్దరిపై కేసు నమోదు






**మన దునియా.**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలానికి చెందిన జర్నలిస్టు ఇప్పకాయల సాగర్‌ను ఫోన్‌లో బెదిరించిన ఘటనపై రాయపల్లి గ్రామ సర్పంచ్ తాడం తిరుపతి, అంకం రాజేందర్‌లపై రేగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ప్రభుత్వ భూముల నుంచి అక్రమంగా మట్టి తరలింపుపై వార్త ప్రచురించిన నేపథ్యంలో తనను దూషించి, ప్రాణహాని హెచ్చరికలు చేశారని సాగర్ జర్నలిస్టు సంఘాల నాయకులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, అఖిల భారతీయ జర్నలిస్టు ప్రొడక్షన్ ఫోర్స్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులను సహించబోమని హెచ్చరించారు. అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే విలేకరులను బెదిరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. జర్నలిస్టుల భద్రత విషయంలో రాజీ ఉండదని, అవసరమైతే చట్టపరమైన చర్యలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కేసు నమోదు చేసి చర్యలు ప్రారంభించిన రేగొండ పోలీసులను జర్నలిస్టు సంఘాల నాయకులు అభినందించారు.



FIRST INFORMATION REPORT (Under section 173 and 176 BNSS) T.S.P.M. Orders 470,500

1. District Jayashankar Bhupalpally P.S. regonda Year 2026 FIR No. 147/2026 Date 06-06-2026
2. Acts & Section(s): 351(2),352,r/w 3(5) BNS,
3. a) Occurrence of Offence: Day Monday Date & Time From 25-05-2026 00:00:00
   Date & Time To Prior To Time Period
   b) Information Received at P.S.: Date & Time 06-06-2026 15:00
   General Diary Reference: Entry No 18 Date & Time 06-06-2026 15:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
   a) Distance and Direction From P.S.: 5 km, West Beat No.
   b) Address Place Rayapaly Area/Mandal Regonda Street/Village
   City/District JAYASHANKAR BHUPALAPALLY State Telangana PIN
   c) In case, outside the limit of this Police Station, then
   Name of P.S. District
6. Complainant / Informant:
   a) Name Eppakayala Sagar
   b) Father's /Husband's Name Srinivas
   c) Date/Year of Birth Age 38 Years
   d) Nationality India e) Caste
   f) Passport No Date of Issue Place of Issue
   g) Occupation Mobile No. 9652194331
   h) Address House No Area/Mandal Regonda Street/Village Rayapally
   City/District JAYASHANKAR BHUPALAPALLY State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
   Serial No : 1
   a) Name Ankam Rajender
   b) Father's /Husband's Name Saraiah

Scanned with OKEN Scanner

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



# నిజాయితీకి 43 ఏళ్ల నిరీక్షణ..!

**"బక్కని" సేవలకు ఏది గుర్తింపు ..?**
**గత 43 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలోనే సేవలు**
**బాబు తెలంగాణకు "రాజ్యసభ" ఇస్తారా..!**
**అనేక అవమానాలు, ఇబ్బందులు ఎదురైనా టీడీపీలోనే..**

**మన దునియా,షాద్ నగర్:జూన్ 07**

పదవులు రాకపోతే పార్టీలు మారే నాయకులు ఉన్న ఈ సమాజంలో.. గత 43 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి నమ్మిన బంటుగా నిజాయితీ ఉన్న నాయకుడిగా నిబద్ధతతో పనిచేస్తూ రాష్ట్రస్థాయిలో ఎంతో గుర్తింపు పొందిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులుకు రాజకీయాల్లో సరైన ప్రాధాన్యత గుర్తింపు కనుమరుగయింది. తెలంగాణలో తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ఏర్పరచుకున్న నర్సింహులు నేటి రాజకీయాలకు ఆయన భిన్నంగా ఉంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుకు తెలంగాణలో చేదోడు వాదోడుగా నిలిచి తలలో నాలలుకలా ఉంటారంటే అతిశయోక్తి కాక తప్పదు. గత 43 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకొని నిజాయితీగా నిబద్ధతగా పార్టీలోని ఉంటున్నారు. రాష్ట్రంలో రాజకీయంగా ఎన్ని అవమానాలు, ఇబ్బందులు ఎదురైనా పార్టీ నే నమ్ముకుని ముందుకు సాగుతున్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత తెలుగుదేశం పార్టీ దాదాపు కనుమరుగైంది. అయినా నమ్ముకున్న పార్టీని విడిచిపెట్టకుండా నేటికీ ఆ పార్టీలోని కొనసాగుతున్నారు.




తెలుగుదేశం పార్టీలో ఏ కార్యకర్తకు దక్కని అదృష్టం నర్సింహులుకు లభించింది.

మహానుభావుడు దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ పగ్గాలు తెలంగాణ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా నర్సింహులు చేపట్టడం ఒక రికార్డుగా చెప్పవచ్చు. తెలుగుదేశం పార్టీ తెలంగాణ అధ్యక్షుడిగా సేవలు అందించిన ఆయన పదవి అనతికాలంలోని చేజారిపోయింది. ఆయన స్థానంలో బీసీ నాయకుడు ఎల్ రమణను నియమించారు. అయితే రమణ బిఆర్ఎస్ పార్టీలో చేరాక టిడిపి పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. ఆ తర్వాత బక్కని నరసింహులు నియమించారు. ఏం జరిగిందో తెలియదు కానీ 2022లో కాసాని జ్ఞానేశ్వర్ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఆయన కూడా మధ్యంతరంగా పార్టీని వెళ్లిపోయారు. ఎంతో నిజాయితీగా ఉన్న బక్కని నర్సింహులును కాదని నియమించిన వారు పార్టీని మోసం చేసి వెళ్లిపోయిన బక్కని మాత్రం తెలుగుదేశం పార్టీలో ఒక నిజాయితీ గల నాయకుడిగా నిబద్ధతగా సేవలు నేటికి అందిస్తూ వస్తున్నారు. అయితే తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రెండు కళ్ళు అంటూ చెప్పిన పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు రాజ్యసభ పదవుల విషయంలో తెలంగాణకు న్యాయం చేస్తారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాదు పార్టీలో ఎంతో నమ్మకస్తుడైన బక్కని నరసింహులుకు అవకాశం దక్కుతుందా అని పలువురు ఎదురుచూస్తున్నారు. ఇటీవలే పార్టీ తరపున పార్లమెంట్ ఎగువ సభకు పంపే ముగ్గురు అభ్యర్థుల పేర్లను టీడీపీ పార్టీ ఖరారు చేస్తూ అధిష్ఠానం శనివారం రాత్రి అధికారికంగా ప్రకటించింది. పార్టీ పట్ల అంకితభావం, సామాజిక సమతుల్యతతో పాటు యువ నాయకత్వానికి పెద్దపీట వేస్తూ వారిని ఎంపిక చేసినట్టు పార్టీ స్పష్టం చేసింది. భాష్యం రామకృష్ణ, సానా సతీష్, చింతకాయల విజయ్ కు టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు బి.ఫారాలు అందజేశారు.మూడో పదవిని ఎస్సీ లేదా బీసీకి ఇవ్వాలని భావిస్తుండగా.. వారిలో ఎవరిని ఎంపిక చేయాలనేది తేలితే మూడుసీట్లకు అభ్యర్థుల్ని ప్రకటిస్తారని చెబుతున్నారు. మరి బీసీ వైపు మొగ్గు చూపుతారా, ఎస్సీని రాజ్యసభకు పంపిస్తారా ఎస్సీ వైపు ప్రాధాన్యత ఇస్తే తెలంగాణ నుండి బక్కని నరసింహులుకు అవకాశం ఇస్తారా అని పలువురు అంటున్నారు. తెలంగాణపై అభిమానం ప్రేమ ఉంటే బక్కనికి మంచి పదవిని ఇచ్చే విషయం ఆలోచించాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బక్కని రాజకీయాల్లో తన నిజాయితీని తెలుగుదేశం పార్టీలో నిరూపించుకున్నారు. ఇక పోతే చంద్రబాబు కూడా తనకు తెలంగాణలో నమ్మిన బంటుగా ఉన్న బక్కనికి రాజ్యసభలో ప్రాధాన్యత ఇస్తారా అన్నది వేచి చూడాలి. 43 ఏళ్లుగా పార్టీని అంటిపెట్టుకొని తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి జీవగంచజిపోస్తున్న కరుడుగట్టిన నేతకు సముహిత స్థానం లభిస్తుందా చూడాలి.




ఎవరి "బక్కని"..?

షాద్ నగర్ నియోజకవర్గానికి చెందిన బక్కని నర్సింలు 1983లో తెలుగుదేశం పార్టీలో సాధారణ కార్యకర్తగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. ఆయన ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లా తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశారు. నరసింహులు 1994లో జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో షాద్‌నగర్ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ పి.శంకరరావు పై 45,822 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీలోకి అడుగు పెట్టారు. ఆయన 1999లో జరిగిన ఎన్నికల్లో టిడిపి, బీజేపీ పొత్తుల్లో భాగంగా బీజేపీకి ఈ స్థానం కేటాయించడంతో ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. నరసింహులు 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో షాద్‌నగర్ నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి.శంకరరావు చేతిలో 10,632 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. అనంతరం ఆయన తెలుగుదేశం పార్టీ షాద్‌నగర్ నియోజక వర్గ ఇన్‌చార్జిగా, టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా, కార్యనిర్వాహక కార్యదర్శిగా, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా, టీటీడీ (తిరుపతి) పాలకమండలి సభ్యుడిగా, టీడీపీ ఎన్నికల కమిటీ సభ్యుడిగా, క్రమశిక్షణ కమిటీ సభ్యుడిగా, ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా, టీడీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. బక్కని నరసింహులు 2014 పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ లోక్‌సభ నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. నర్సింహులు 19 జూలై 2021న తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితుడయ్యారు. బక్కని నర్సింహులు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా, జాతీయ కార్యదర్శిగా 2022 నవంబరు 04న నియమితుడయ్యారు..

# సామాన్యుడికి మళ్లీ షాక్..! పెరిగిన వంట గ్యాస్ ధర -- రూ.29 అదనపు భారం

**మన దునియా,న్యూఢిల్లీ:జూన్ 07**



ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ చార్జీలు, ఇంధన ధరల పెరుగుదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మరోసారి షాక్ ఇచ్చింది. గృహ వినియోగ ఎల్పీజీ (వంట గ్యాస్) సిలిండర్ ధరను రూ.29 మేర పెంచుతూ ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు ఈ రోజు (జూన్ 7) నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తాయని అధికారులు వెల్లడించారు.దేశవ్యాప్తంగా 14.2 కిలోల గృహ వినియోగ వంట గ్యాస్ సిలిండర్లపై ఈ ధరల పెంపు వర్తించనుంది. తాజా పెంపుతో దేశంలోని పలు నగరాల్లో ఎల్పీజీ ధరలు పెరిగాయి. స్థానిక పన్నులు, రవాణా ఖర్చుల ఆధారంగా రాష్ట్రాల వారీగా ధరల్లో స్వల్ప మార్పులు ఉండవచ్చని అధికారులు తెలిపారు.గత మూడు నెలల వ్యవధిలో ఇది రెండోసారి వంట గ్యాస్ ధరలు పెరగడం గమనార్హం. ఈ ఏడాది మార్చి నెలలో కూడా గ్యాస్ ధరలు పెరిగిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి రూ.29 పెరగడంతో కుటుంబాల నెలవారీ ఖర్చులపై అదనపు భారం పడనుంది. ముఖ్యంగా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్‌పై ఈ ప్రభావం స్పష్టంగా కనిపించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కూరగాయలు, సరుకుల ధరలు పెరగడం, విద్యా ఖర్చులు, వైద్య వ్యయం, పెట్రోల్–డీజిల్ ధరల ప్రభావంతో సామాన్యుడి జీవితం భారంగా మారిన వేళ వంట గ్యాస్ ధర పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. వంటింటి ఖర్చులు మరింత పెరగనున్నాయనే ఆందోళన కుటుంబాల్లో వ్యక్తమవుతోంది.అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల హెచ్చుతగ్గులు, దిగుమతి వ్యయాల పెరుగుదల, చమురు సంస్థల ఆర్థిక పరిస్థితుల కారణంగానే గ్యాస్ ధరలను సవరించినట్లు చమురు సంస్థలు పేర్కొంటున్నాయి. అయితే ధరల పెంపుపై కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉపశమన ప్రకటన వెలువడకపోవడంతో వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా వంట గ్యాస్ ధరలు పెరిగే అవకాశం ఉంది. ప్రాంతాల వారీగా స్థానిక పన్నులు, రవాణా ఛార్జీల ఆధారంగా ధరల్లో స్వల్ప తేడాలు ఉండవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ రోజు నుంచే అమల్లోకి వచ్చిన తాజా పెంపుతో సామాన్య కుటుంబాలకు వంట గ్యాస్ కొనుగోలు మరింత భారంగా మారనుంది.

## ప్రైవేట్ పాఠశాలల ఫీజులకు చెక్.. గీత దాటితే 'వాతే' అంటూ విద్యాశాఖ మంత్రి విజయ్ కుమార్ కఠిన హెచ్చరిక!

**మన దునియా,తమిళనాడు:జూన్ 07**

కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాలల ఇష్టారాజ్య ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు గానూ ప్రభుత్వం నిర్దేశిత ఫీజుల పరిమితిని ఖరారు చేసింది. ఈ నిబంధనలను ఉల్లంఘించి, పరిమితికి మించి ఒక్క రూపాయి అదనంగా వసూలు చేసినా కఠిన చర్యలు తప్పవని విద్యాశాఖ మంత్రి విజయ్ కుమార్ ప్రైవేట్ యాజమాన్యాలను తీవ్రంగా హెచ్చరించారు. "ప్రభుత్వం గీసిన గీత దాటితే వాతే" అంటూ ఆయన క్లియర్ కట్ వార్నింగ్ ఇచ్చారు.

**ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి విజయ్ కుమార్ స్పష్టం చేసిన ప్రధానాంశాలు ఇవే:**

ఫీజుల ఖరారు ప్రైవేట్ పాఠశాలలు వసూలు చేయాల్సిన ఫీజుల గరిష్ట పరిమితిపై ఒక పటిష్టమైన విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. పాఠశాలల్లో ఉండే వసతులు, తరగతుల ఆధారంగా ఈ ఫీజుల నిర్మాణం ఉంటుంది.యాజమాన్యాలకు హెచ్చరిక: చదువును వ్యాపారంగా మార్చి, అడ్మిషన్లు, డొనేషన్లు, పుస్తకాలు, యూనిఫామ్స్ పేరిట తల్లిదండ్రులను వేధించే స్కూళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాకుండా, సదరు పాఠశాలల గుర్తింపును రద్దు చేయడానికి కూడా వెనుకాడబోమని మంత్రి స్పష్టం చేశారు.పారదర్శకత – పర్యవేక్షణ: ప్రతి పాఠశాల తమ ఫీజుల వివరాలను నోటీస్ బోర్డులపై మరియు ఆన్‌లైన్ పోర్టల్‌లో బహిరంగంగా ఉంచాలి. ఫీజుల దోపిడీపై ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రతి జిల్లాలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షక కమిటీలను, టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మధ్యతరగతి, పేద కుటుంబాలపై ఫీజుల భారం పడకుండా, విద్యను అందరికీ అందుబాటులో ఉంచడమే ధ్యేయంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని.. ఎక్కడైనా నిబంధనలు ఉల్లంఘిస్తే తల్లిదండ్రులు ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని మంత్రి విజయ్ కుమార్ గారు భరోసా ఇచ్చారు.

## తెలంగాణ విద్యార్థులకు శుభవార్త..13 రోజులు దసరా, 5 రోజులు సంక్రాంతి సెలవులు ఖరారు!

**మన దునియా,హైదరాబాద్:జూన్ 07**



తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు విద్యాశాఖ కీలక అప్‌డేట్ ఇచ్చింది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి 2026–27 విద్యా సంవత్సరపు వార్షిక అకడమిక్ క్యాలెండర్‌ను పాఠశాల విద్యాశాఖ అధికారికంగా విడుదల చేసింది.రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, సిలబస్ పూర్తి చేయడానికి వీలుగా మొత్తం 227 పనిదినాలను విద్యాశాఖ ఖరారు చేసింది. ఈ కొత్త క్యాలెండర్ ప్రకారం తెలంగాణలో ఎంతో వైభవంగా జరుపుకునే దసరా పండుగకు ఈసారి భారీగానే సెలవులు దక్కాయి. అక్టోబర్ 10, 2026 నుండి అక్టోబర్ 22, 2026 వరకు మొత్తం 13 రోజుల పాటు దసరా సెలవులను ప్రకటించారు. అలాగే సంక్రాంతి పండుగ పురస్కరించుకుని జనవరి 13, 2027 నుండి జనవరి 17, 2027 వరకు మొత్తం 5 రోజుల పాటు పాఠశాలలకు సెలవులు ఉంటాయి. ఈ విద్యా సంవత్సరానికి గానూ ఏప్రిల్ 23, 2027ను చివరి పనిదినంగా విద్యాశాఖ నిర్ణయించింది. ఆ తర్వాత ఏప్రిల్ 24, 2027 నుండి జూన్ 13, 2027 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఉంటాయి. తిరిగి జూన్ 14, 2027న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. పాఠశాల విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఉచిత మరియు నిర్బంధ విద్యా హక్కు చట్టం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో నిర్దేశిత పనిదినాలు ఉండేలా ఈ క్యాలెండర్‌ను రూపొందించారు. నిర్ణీత సమయంలోగా సిలబస్‌ను పూర్తి చేయాలని, ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా అకాడమిక్ ప్లాన్‌ను అమలు చేయాలని విద్యాశాఖ ఆదేశించింది. ముఖ్యంగా అక్టోబర్‌లో వచ్చే దసరా సెలవులను, జనవరిలో వచ్చే సంక్రాంతి సెలవులను విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ ప్రయాణ ప్రణాళికల కోసం ముందుగానే ప్లాన్ చేసుకునేలా ఈసారి ముందే స్పష్టతనిచ్చారు. ప్రైవేట్ పాఠశాలలు కూడా విద్యాశాఖ ప్రకటించిన ఈ అధికారిక క్యాలెండర్‌ను తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. పరీక్షల పూర్తి వివరణాత్మక షెడ్యూల్ త్వరలోనే జిల్లాల వారీగా పాఠశాలలకు చేరనుంది.

## ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనం మరో కుటుంబంలో విషాదం.. రైల్వే ఉద్యోగి ఆత్మహత్య

**మన దునియా,డోర్నకల్:జూన్ 07**



ఆన్‌లైన్ బెట్టింగ్‌ల వ్యసనం మరో కుటుంబంలో విషాదాన్ని నింపింది. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం వెన్నారం గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి బోయినపల్లి ఆంజనేయులు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.గ్రామ శివారులోని ఓ చెట్టుకు ఉరివేసుకుని ఆంజనేయులు ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటుపడిన ఆయన సుమారు రూ.30 లక్షల మేర అప్పుల పాలైనట్లు గ్రామస్థులు చర్చించుకుంటున్నారు. ఆర్థిక ఒత్తిడి, అప్పుల భారం కారణంగానే ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.ఆంజనేయులు మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.ఇటీవల కాలంలో ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, గేమింగ్ యాప్‌ల కారణంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ పలువురు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్న ఘటనలు వెలుగుచూస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటన కూడా అలాంటి పరిణామాలపై మరోసారి చర్చకు దారితీసింది.గమనిక: ఈ వార్తలోని వివరాలు స్థానిక వర్గాల ద్వారా అందిన ప్రాథమిక సమాచారం ఆధారంగా పొందుపరచబడ్డాయి. ఘటనకు సంబంధించిన వాస్తవ పరిస్థితులు, ఆత్మహత్యకు దారితీసిన కారణాలు తదితర అంశాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అధికారిక విచారణ పూర్తయిన అనంతరం మాత్రమే పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## ఫోన్ ట్యాపింగ్ వివాదం: “నా ఫోన్ మాత్రమే కాదు.. హరీశ్ ఫోన్ కూడా ట్యాప్ చేశారు” -- ఎంపీ చామల సంచలన ఆరోపణ

మన దునియా,హైదరాబాద్:జూన్ 07




ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర అధికార దుర్వినియోగానికి పాల్పడిందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో తన ఫోన్ మాత్రమే కాకుండా అప్పటి మంత్రి హరీశ్‌రావు ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో భాగంగా శనివారం సిట్ అధికారులు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, 2023లో తన ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు తనకు తెలిపారని చెప్పారు. ఆ సమయంలో తాను టీపీసీసీ మీడియా కమిటీ చైర్మన్‌గా పనిచేస్తూ, అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి సన్నిహితంగా ఉండటమే ట్యాపింగ్‌కు కారణమని ఆరోపించారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేసిన చామల, “అధికార దుర్వినియోగంలో కేసీఆర్‌ను మించిన వారు లేరు. అధికారం కోసం ఆయన ఎంతకైనా తెగిస్తారు” అని వ్యాఖ్యానించారు. తన ఫోన్‌తో పాటు హరీశ్‌రావు ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని పేర్కొంటూ, “ఈ విషయాన్ని హరీశ్‌రావు కాదనగలరా?” అని ప్రశ్నించారు.ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందనే అనుమానంతోనే హరీశ్‌రావు తన వ్యక్తిగత సిబ్బందిలో మార్పులు చేశారని, పీఏతో పాటు కారు డ్రైవర్‌ను కూడా మార్చుకున్నారని చామల తెలిపారు. ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడి గోప్యతను ఉల్లంఘించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఎవరైనా తప్పు చేసి ఉంటే చట్టం ముందు తప్పకుండా శిక్ష అనుభవించాల్సిందేనని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుండగా, సిట్ అధికారులు మరిన్ని కీలక వివరాలను సేకరిస్తున్నారు.

# టీమిండియా టీ20 జట్టులో భారీ మార్పులు..

మన దునియా,న్యూఢిల్లీ:జూన్ 07

టీ20 జట్టులో బీసీసీఐ పెను మార్పులు చేసింది. ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనలతో పాటు ఏషియన్ గేమ్స్‌కు సరికొత్త జట్టును ప్రకటించింది. ఈ సిరీస్‌లకు శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా, తిలక్ వర్మను వైస్ కెప్టెన్‌గా నియమించారు.అయితే అందరి దృష్టిని ఆకర్షించింది మాత్రం 15 ఏళ్ల వండర్ కిడ్ వైభవ్ సూర్యవంశీ ఎంపికే, ఐపీఎల్‌లో పరుగుల వరద పారించిన ఈ కుర్రాడు.. సచిన్ టెండూల్కర్ రికార్డును బ్రేక్ చేస్తూ భారత జట్టుకు ఎంపికయ్యాడు. ఈ సరికొత్త జట్టు విశేషాలేంటో ఇప్పుడు చూద్దాం.సచిన్ టెండూల్కర్ రికార్డును బద్దలు కొట్టిన వైభవ్ సూర్యవంశీ కొత్త చరిత్ర సృష్టించాడు, భారత క్రికెట్‌లో కొత్త యుగానికి నాంది పలికింది. కేవలం 15 ఏళ్ల వయసులోనే బీహార్ సంచలనం వైభవ్ సూర్యవంశీ టీమిండియా సీనియర్ జట్టుకు ఎంపికై చరిత్ర సృష్టించాడు. గతంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ 16 ఏళ్ల 205 రోజులకు అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేట్రం చేశారు. జూన్ 26 నుంచి ఐర్లాండ్‌తో ప్రారంభమయ్యే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ ఆడితే, భారత్ తరఫున అతి పిన్న వయసులో డెబ్యూ చేసిన క్రికెటర్‌గా సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 36 ఏళ్ల రికార్డు చెరిపేసాడు .

శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ పగ్గాలు:

ఇప్పటివరకు టీ20 కెప్టెన్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌పై సెలక్టర్లు వేటు వేశారు. అతని స్థానంలో శ్రేయస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా నియమిస్తూ బీసీసీఐ సంచలన నిర్ణయం తీసుకుంది.ఇక శ్రేయస్ ఐపీఎల్‌లో కోల్‌కతా, పంజాబ్ జట్లను అద్భుతంగా నడిపించిన అనుభవం ఉండటంతో సెలక్టర్లు అతని వైపు మొగ్గు చూపారు. యువ ఆటగాడు తిలక్ వర్మకు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.

సీనియర్లకు షాక్.. భారీ మార్పులు:

ఈ సరికొత్త టీ20 జట్టులో హార్దిక్ పాండ్య, రింకూ సింగ్, సూర్యకుమార్ యాదవ్ వంటి స్టార్ ఆటగాళ్లకు చోటు దక్కలేదు. ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించిన అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీశ్ కుమార్ రెడ్డి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణాలకు జట్టులో స్థానం కల్పించారు. అలాగే దేశవాళీ, ఐపీఎల్‌లో అదరగొట్టిన ప్రిన్స్ యాదవ్‌కు కూడా తొలిసారి పిలుపు వచ్చింది.

ఆర్‌సీబీ ఆటగాళ్లకు మొండిచేయి:

ఈసారి జట్టు ఎంపికలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ప్లేయర్లకు పెద్ద షాక్ తగిలింది. ఆర్‌సీబీ మినహా మిగిలిన అన్ని ఐపీఎల్ జట్ల నుండి ఎవరో ఒకరు టీమిండియాకు ఎంపికయ్యారు. ఆర్‌సీబీని ఐపీఎల్‌లో ముందుండి నడిపించిన రజత్ పాటిదార్, నిలకడగా రాణించిన దేవదత్ పడిక్కల్‌ను సెలక్టర్లు పూర్తిగా పక్కన పెట్టేయడం నెటిజన్ల మధ్య పెద్ద చర్చకు దారితీసింది.వచ్చే టీ20 వరల్డ్ కప్ సైకిల్‌ను దృష్టిలో పెట్టుకుని బీసీసీఐ జట్టులో భారీ మార్పులకు శ్రీకారం చుట్టినట్లు కనిపిస్తోంది. సీనియర్లను పక్కన పెట్టి కుర్రాళ్లకు, ముఖ్యంగా 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇవ్వడం ఒక సాహసోపేతమైన నిర్ణయమే. మరి శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఈ సరికొత్త యంగ్ ఇండియా.. ఇంగ్లండ్, ఐర్లాండ్ గడ్డపై ఎలాంటి అద్భుతాలు సృష్టిస్తుందో చూడాలి.




# చేప మందు పంపిణీ.. హైదరాబాద్ వాసులకు ట్రాఫిక్ పోలీసుల అలర్ట్..

మన దునియా,హైదరాబాద్:జూన్ 07

హైదరాబాద్: ప్రతి ఏడాది ఆస్తమా రోగులకు ఇచ్చే చేప ప్రసాదం పంపిణీకి సమయం ఆసన్నమైంది. జూన్ 8, 9 తేదీల్లో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రతి ఏడాది లాగానే ఈసారీ వేలు, లక్షల మంది వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. చేప మందు తీసుకుంటే ఆస్తమా తగ్గుతుందనే నమ్మకంతో తండోపతండాలుగా వస్తుంటారు. అయితే, చేప మందు కోసం వచ్చే వారికి, అలాగే నగర వాసులకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అలర్ట్ జారీ చేశారు. ఈ రెండు రోజులు ట్రాఫిక్ మళ్లింపునకు సంబంధించి పలు సూచనలు చేశారు.




**దారి మళ్లింపు..**

హైదరాబాద్ ఎంజే మార్కెట్ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను పోలీసులు అబిడ్స్, నాంపల్లి జీపీవో (జనరల్ పోస్ట్ ఆఫీస్) వైపు మళ్లించనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగం బజార్ నుంచి నాంపల్లి వైపు వెళ్లే వాహనాలను అలస్కా జంక్షన్ వద్ద దారుసలాం, ఏక్ మినార్ వైపునకు మళ్లిస్తారు. ఎంజే మార్కెట్– తాజ్ ఐలాండ్ మధ్య ప్రైవేట్, భారీ రవాణా వాహనాలకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఆ మార్గంలో వచ్చే వాహనాలను ఎంజే మార్కెట్, ఏఆర్ పెట్రోల్ బంక్ నుంచి జీపీవో వైపునకు మళ్లించనున్నారు.

**పార్కింగ్ సదుపాయం..**

నాంపల్లి వైపు నుంచి చేప ప్రసాదం కోసం వచ్చే కార్లు వంటి నాలుగు చక్రాల వాహనదారులు తమ వాహనాలను గృహ కల్ప, గగన్ విహార్, చంద్ర విహార్ వద్ద పార్క్ చేయాలి. వాహనాల పార్కింగ్ అనంతరం గేట్ నంబర్ 2 నుంచి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోకి కాలినడకన వెళ్లాల్సి ఉంటుంది. అలాగే ఎంజే మార్కెట్ నుంచి వచ్చే ద్విచక్ర వాహనదారులు మనోరంజన్ కాంప్లెక్స్‌లో తమ వాహనాలను పార్క్ చేయాలి. కాగా, నాంపల్లి నుంచి వచ్చేవారు షెజాన్ హోటల్ పక్కన ఉన్న భీమ్ రావు బడా సమీపంలో పార్క్ చేసుకోవాలి. షెజాన్ హోటల్ ముందు ట్రాఫిక్ పోలీసులు ఆటో స్టాండ్‌ను ఏర్పాటు చేశారు. అలాగే అన్ని ఆర్టీసీ బస్సులు, వ్యాన్‌లను కేంద్ర గిడ్డంగుల సంస్థ పార్కింగ్ ప్రాంతంలో నిలుపుతారు. ఎంజే మార్కెట్ నుంచి వచ్చే బస్సులు, వ్యాన్‌లకు చివరి స్టాప్ గాంధీ భవన్ బస్ స్టాప్. అదేవిధంగా, నాంపల్లి నుంచి బస్సులు, వ్యాన్‌లలో వచ్చే ప్రయాణికులు గృహ కల్ప బస్ స్టాప్ వద్ద దిగి, కాలినడకన ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ గేట్ నంబర్ 2 ద్వారా లోపలికి వెళ్లాలి.

**వీఐపీ ప్రవేశాలు..**

ఎంజే మార్కెట్ నుంచి వచ్చే వీఐపీ పాస్ వాహనదారులందరూ గాంధీ భవన్ వైపునకు వెళ్లాలి. అదాబ్ హోటల్ లేన్ వద్ద ఎడమవైపునకు తిరిగి గేట్ నంబర్ 1, సీడబ్ల్యూ గేట్ మీదుగా వీఐపీ ఎంట్రీ గేట్‌నకు చేరుకోవాలి. నాంపల్లి నుంచి వచ్చేవారు గాంధీ భవన్ వద్ద యూటర్న్ తీసుకుని, సీడబ్ల్యూ గేట్ వైపు ఎడమవైపునకు తిరిగి వీఐపీ ఎంట్రీ గేట్‌లోకి ప్రవేశించాలి. వీఐపీ వాహనాలన్నింటినీ కేటాయించిన పార్కింగ్ ప్రాంతంలోనే పార్క్ చేయాల్సి ఉంటుంది..

## అలాంటివారు ఈ పండు తినకండి!



జామ పండు.. పేదల ఆపిల్ గా పేరు దక్కించుకున్న జామ పండు అన్ని సీజన్లో విరివిగా లభిస్తుంది. దానిమ్మ పండ్లతో పోల్చుకుంటే ఖర్చు కూడా చాలా తక్కువ. చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరు కూడా జామ పండును ఎంతో ఇష్టంగా తింటారు. జామపండు పోషకాలకు నిలయం అని చెప్పవచ్చు. ఇకపోతే జామ పండు తినడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా లభిస్తాయి.. అయితే కొంతమందికి జామపండు పడదు. కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ కూడా వస్తాయి. ఇంకొంతమంది ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఇకపోతే ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జామ పండు తినకూడదో ఇప్పుడు చూద్దాం. జామ పండు చలికాలంలో తింటే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీ పవర్ ను పెంచుతుంది. జామ పండు తినడం వల్ల రక్తపోటు తగ్గడంతో పాటు గుండె ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. జామ పండులో ఉండే విటమిన్ ఏ కంటి ఆరోగ్యాన్ని పెంచుతుంది. అలాగే శరీరానికి కావలసిన విటమిన్ డి కూడా లభిస్తుంది. ఇన్ని పోషకాలు ఉన్న జామ పండు కి కొంత మంది దూరంగా ఉండాలి.అలర్జీ సమస్యలతో బాధపడేవారు జామపండు తినకపోవడం మంచిది. అలాగే చర్మవ్యాధులు, శ్వాసకోశ వ్యాధులతో బాధ పడే వారు కూడా జామపండు తినకూడదు. జామ పండు తింటే చర్మం పై దద్దుర్లు, మంట, వాపు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమస్యలు ఉన్నవారు జామపండుకు దూరంగా ఉండటమే మేలు అని నిపుణులు చెబుతున్నారు. అలాగే గ్యాస్ట్రిక్, ఎసిడిటీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండాలి. జామ పండు జీర్ణం అవ్వడానికి ఎక్కువ సమయం పడుతుంది కాబట్టి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా జామ పండుకు దూరంగా ఉండటమే మంచిది.

## పడుకునే ముందు వాము నీటిని తాగితే ఇన్ని లాభాలా?

వామును మెత్తటి పౌడర్‌గా చేసుకుని నిల్వ చేసుకోవాలి. పంటి నొప్పితో ఇబ్బంది పడుతున్నవారు.. అర టీ స్పూన్ వాము పౌడర్, కొద్దిగా ఆలివ్ ఆయిల్, గోరువెచ్చని నీటితో కలిపి తాగితే, పంటి నొప్పిని తగ్గిస్తుంది. అంతేకాదు..నోటి దుర్వాసన కూడా దూరమవుతుంది. గోరువెచ్చని నీటిలో వాము పౌడర్ కలిపి తాగడం వల్ల నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే తిమ్మిర్లు, కడుపు నొప్పిని దూరం చేస్తుంది. పొత్తి కడుపు తగ్గుతుంది. ఇలా క్రమంగా వాము వాటర్ తాగుతూ ఉంటే.. బరువు కూడా తగ్గుతారు. ఇందుకోసం వాము పొడి లేదంటే, వాముని నేరుగా కూడా తీసుకోవచ్చు. వాములో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల శ్వాస కోస వ్యాధులు రాకుండా ఉంటాయి. ఒక వేళ జలుబు, దగ్గు, కఫం లాంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ నీటిని తాగడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి. రాత్రి పడుకునే ముందు ఇలా గోరువెచ్చని నీటిలో వాము పౌడర్‌ని కలిపి తాగడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. సాధారణంగా కడుపు ఉబ్బరం, త్రేన్పులు, జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో ఈ వాము వాటర్ బాగా హెల్ప్ చేస్తాయి. వాముని కప్పున్నర నీటిలో వేసి మరిగించి కప్పు అయ్యే వరకూ ఉంచాలి. దీనిని ఫిల్టర్ చేసి రెగ్యులర్‌గా తీసుకుంటే బరువు తగ్గుతారు. పిల్లలకు అరుగుదల సరిగ్గా లేకపోయినా, పెద్దలు గ్యాస్ లాంటి వాటితో బాధ పడుతున్నా వాము ఔషధంగా పనిచేస్తుంది. వాముతో జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తుంది.



# పిల్లల్లో జింక్ లోపం నష్టాలు...

ప్రతి తల్లిదండ్రులకి వారి పిల్లలే ఒక ప్రపంచంగా భావిస్తూ, వారు పడిన కష్టం వారి పిల్లలు పడకూడదు అంటు,వారికి ఏమి ఇష్టమైతే ఆట వస్తువులు కొనివ్వడం,ఇష్టమైన ఆహారాలను అతిగా ఇవ్వడం, సరైన క్రమశిక్షణలో పెట్టకపోవడం వంటి వాటి వల్ల సమాజానికి ఎంత హాని కలుగుతుందో అంతే మోతాదులో వారి ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని గ్రహించలేకపోతున్నారు. పిల్లలకు పోషకాహార లోపాలలో తలెత్తడం వాళ్ళ వారి ఆరోగ్యం రోజురోజుకి క్షీణిస్తోందని వైద్య నిపుణులు కూడా హెచ్చరిస్తూ ఉన్నారు.మరి ముఖ్యంగా 10 మందిలో 6 మంది పిల్లలు జింక్ లోపాలతో బాధపడుతున్నారని,దాని వల్ల చాలా అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు కూడా. రోగనిరోధక వ్యవస్థ దెబ్బ తినడం. : పిల్లలు తినే ఆహారాల్లో జింకు లోపం వల్ల,రోగాలకు కారణమైన బ్యాక్టీరియా మరియు ఫంగస్ తో సైనికుడిలా పోరాడే రోగనిరోధక వ్యవస్థ దెబ్బతింటుందని చాలా పరిశోదనాల్లో కూడా తేలింది.కావున ఇమ్యూన్ సిస్టమ్ సరిగా పని చేసేందుకు జింక్ అధికంగా ఉన్న గుమ్మడి కాయ,గుమ్మడి గింజలు,బాదాం,పాలు, అరటిపండు వంటి ఆహారాలను అధికంగా ఇవ్వడం అలవాటు చేయండి. బ్లడ్ క్లాటింగ్ అవకపోవడం..: పిల్లలు తరుచూ దెబ్బలు తగిలించుకుంటూనే ఉంటారు.కొంతమందికి బ్లడ్ కొంతసేపు వచ్చి,గాయం దగ్గర బ్లడ్ క్లాట్ అవుతుంది.కానీ జింక్ లోపం కలవారికి బ్లడ్ గడ్డ కట్టకుండా,దారాలంగా రక్తం వస్తూనే ఉంటుంది. రక్తహీనత ఏర్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కావున పిల్లలకు బ్లడ్ క్లాటింగ్ సక్రమంగా జరగాలంటే జింకు ఉన్న ఆహారాలు ఎక్కువగా ఇవ్వడం చాలా అవసరం.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం




# టీమిండియా కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్... రోహిత్ శర్మ స్పందన

**భారత టీ20 జట్టు కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రాణిస్తాడని రోహిత్ ధీమా**

**ముంబై క్రికెట్ వాతావరణం నాయకత్వ లక్షణాలను నేర్పుతుందని వ్యాఖ్య**

**సూర్యకుమార్ యాదవ్ స్ఫూర్తిని, శ్రేయస్ నాయకత్వాన్ని ప్రశంసించిన హిట్ మ్యాన్**

**టీ20 ముంబై లీగ్ యువ ఆటగాళ్లకు గొప్ప వేదిక అని పేర్కొన్న రోహిత్**

**టోర్నీని విజయవంతంగా నిర్వహిస్తున్న ఎంసీఏను అభినందించిన రోహిత్ శర్మ**



భారత టీ20 జట్టు నూతన కెప్టెన్‌గా నియమితుడైన శ్రేయస్ అయ్యర్‌పై సీనియర్ ఆటగాడు, బ్యాటింగ్ దిగ్గజం రోహిత్ శర్మ పూర్తి విశ్వాసం వ్యక్తం చేశాడు. ఈ కొత్త బాధ్యతలో శ్రేయస్ తప్పకుండా రాణిస్తాడని ధీమా వ్యక్తం చేశాడు. అదే సమయంలో, భవిష్యత్ తరాల క్రికెటర్లను తీర్చిదిద్దడంలో టీ20 ముంబై లీగ్ ఒక ముఖ్యమైన వేదిక అని ప్రశంసించాడు.ముంబైలోని వాంఖడే స్టేడియంలో సోబో ముంబై ఫాల్కన్స్, ట్రయంఫ్ నైట్స్ జట్ల మధ్య జరిగిన టీ20 ముంబై లీగ్ మ్యాచ్ సందర్భంగా రోహిత్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ మ్యాచ్‌లో శ్రేయస్ అయ్యర్ 36 బంతుల్లో 61 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడి తన జట్టును గెలిపించాడు.ఈ సందర్భంగా రోహిత్ మాట్లాడుతూ, "ముంబై క్రికెట్‌లో ఆడటం ఎన్నో విషయాలు నేర్పుతుంది. ఇక్కడ ఏదీ సులువుగా రాదు. ప్రతిదీ కష్టపడి సంపాదించుకోవాల్సిందే. కెప్టెన్సీ కూడా అలాంటిదే. చుట్టూ ఉన్నవారి గౌరవాన్ని సంపాదించుకోవాలి" అని అన్నాడు.సూర్యకుమార్ యాదవ్, శ్రేయస్ అయ్యర్‌ల ప్రయాణాలను ఉదాహరణగా చూపుతూ, "సూర్యను చూడండి, అతను 31 ఏళ్ల వయసులో అరంగేట్రం చేశాడు. అంటే అతను ఎప్పుడూ పట్టు వదల్లేదు. ఇప్పుడు శ్రేయస్ టీ20 కెప్టెన్‌గా నియమితుడయ్యాడు. గతంలో అతను తన ఫ్రాంచైజీకి, ముంబైకి కెప్టెన్‌గా వ్యవహరించిన తీరు చూస్తే, అతను కూడా మంచి విజయం సాధిస్తాడని నేను కచ్చితంగా చెప్పగలను" అని రోహిత్ తెలిపాడు.ఐపీఎల్‌లో ఆడని చాలా మంది యువ ఆటగాళ్లకు టీ20 ముంబై లీగ్ ఒక గొప్ప వేదిక అని, ఫ్రాంచైజీల యజమానులు ఈ టోర్నీని గమనిస్తారని హిట్ మ్యాన్ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ ముగిసిన వెంటనే ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు ముంబై క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అజింక్య నాయక్‌ను, అతని బృందాన్ని రోహిత్ ప్రత్యేకంగా అభినందించాడు.

# అరంగేట్రంలోనే మానవ్ సుతార్ అదుర్స్.. ఆఫ్ఘన్‌పై పట్టుబిగించిన భారత్

**మొహాలీలో భారత్–ఆఫ్ఘన్ ఏకైక టెస్టు**

**564 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన భారత్**

**కెరీర్ లో తొలి టెస్ట్ ఆడుతున్ స్పిన్నర్ మానవ్ సుతార్‌కు 3 వికెట్లు**

**రెండో రోజు ఆట ముగిసేసరికి ఆఫ్ఘనిస్థాన్ 113/5**

**451 పరుగుల భారీ ఆధిక్యంలో టీమిండియా**

**ఫాలో–ఆన్ గండంలో ఆఫ్ఘన్ జట్టు**

ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. తొలి ఇన్నింగ్స్ లో భారీ స్కోరు సాధించిన గిల్ సేన, అనంతరం బౌలింగ్‌లోనూ చెలరేగి ఆఫ్ఘన్ జట్టును పీకల్లోతు కష్టాల్లోకి నెట్టింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆఫ్ఘనిస్థాన్ 5 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. భారత జట్టు కంటే ఇంకా 451 పరుగులు వెనుకబడి ఉంది. అరంగేట్రం చేసిన లెఫ్టార్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ 3 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేశాడు.అంతకుముందు, 564/8 పరుగుల వద్ద భారత్ తన తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. వాషింగ్టన్ సుందర్ (52 నాటౌట్) బాధ్యతాయుతమైన అర్ధశతకం సాధించగా, మహమ్మద్ సిరాజ్ (22) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సుందర్ హాఫ్ సెంచరీ పూర్తి కాగానే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి, బౌలర్లకు రెండు సెషన్ల సమయం ఇచ్చాడు.తొలి ఇన్నింగ్స్ ఆడేందుకు బరిలో దిగిన ఆఫ్ఘనిస్థాన్ ఆదిలోనే తడబడింది. పదునైన బంతులతో అదరగొట్టిన మానవ్ సుతార్, అబ్దుల్ మాలిక్‌ను తన తొలి వికెట్‌గా పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత ప్రసిద్ధ్ కృష్ణ నిప్పులు చెరిగే బంతితో సెదిఖుల్లా అటల్ వికెట్ తీశాడు. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో బ్యాటర్లపై ఒత్తిడి పెంచిన సుతార్, రహ్మానుల్లా గుర్బాజ్‌ను కూడా ఔట్ చేశాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, రహ్మత్ షా (43 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. ఈ క్రమంలోనే టెస్టు క్రికెట్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకున్న తొలి ఆఫ్ఘన్ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిదితో కలిసి 36 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పినప్పటికీ, ప్రసిద్ధ్ కృష్ణ అతడిని ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. కాసేపటికే అఫ్సర్ జజాయ్, సుతార్ బౌలింగ్‌లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో ఆఫ్ఘనిస్థాన్ ఫాలో–ఆన్ గండంలో పడింది. రేపు ఆటకు మూడు రోజు కాగా, ఆఫ్ఘన్ జట్టును వీలైనంత త్వరగా ఆలౌట్ చేయాలని టీమిండియా భావిస్తోంది.




## టీజీ 20 ఆటగాళ్ల వేలం: తిలక్ వర్మ కోసం పోటాపోటీ... డీజీపీ సీవీ ఆనంద్ తనయుడికి రూ.17 లక్షలు

**హైదరాబాద్‌లో ప్రారంభమైన తొలి టీజీ20 లీగ్ ఆటగాళ్ల వేలం**

**రికార్డు స్థాయిలో రూ.33 లక్షలకు అమ్ముడైన తిలక్ వర్మ**

**తిలక్‌ను దక్కించుకున్న మెదక్ ఫాల్కన్స్ ఫ్రాంచైజీ**

**మహ్మద్ సిరాజ్‌కు రూ.14 లక్షలు, సీవీ మిలింద్‌కు రూ.17 లక్షలు**

**ఎనిమిది ఫ్రాంచైజీల మధ్య హోరాహోరీగా సాగుతున్న వేలం పాట**

తెలంగాణలోని స్థానిక క్రికెట్ ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ టీ20 (టీజీ20) లీగ్ తొలి సీజన్ ఆటగాళ్ల వేలం ప్రక్రియ ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. రామోజీ ఫిల్మ్ సిటీలోని ప్రిన్సెస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం జరుగుతున్న ఈ వేలంలో యువ సంచలనం, టీమిండియా ఆటగాడు తిలక్ వర్మ రికార్డు ధర పలికాడు. ఐకాన్ ప్లేయర్ల జాబితాలో ఉన్న తిలక్ వర్మను 'మెదక్ ఫాల్కన్స్' ఫ్రాంచైజీ ఏకంగా రూ.33 లక్షల భారీ మొత్తానికి కొనుగోలు చేసింది.ఈ వేలం కోసం సుమారు 1300 మందికి పైగా హెచ్ సీఏ రిజిస్టర్డ్ క్రికెటర్లు తమ పేర్లను నమోదు చేసుకోగా, తుది జాబితాలో 160 మంది ఆటగాళ్లు వేలానికి వచ్చారు. 8 ఫ్రాంచైజీలు ఈ వేలంలో పాల్గొంటున్నాయి. ప్రతి ఫ్రాంచైజీకి ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు రూ.60 లక్షల పర్సును కేటాయించారు. ఐకాన్ ప్లేయర్ల జాబితాలో ఉన్న తిలక్ వర్మ కోసం మెదక్ ఫాల్కన్స్, పాలమూరు స్ట్రైకర్స్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన బిడ్డింగ్‌లో మెదక్ ఫ్రాంచైజీ భారీ ధరకు తిలక్‌ను సొంతం చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది.ఇక టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌ను 'వరంగల్ వారియర్స్' ఫ్రాంచైజీ రూ.14 లక్షలకు దక్కించుకుంది. అయితే, సిరాజ్ కంటే ఎక్కువగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తనయుడు, దేశవాళీ సీనియర్ పేసర్ సీవీ మిలింద్ ధర పలకడం విశేషం. మిలింద్‌ను 'అన్విత ఖమ్మం ఏసెస్' జట్టు రూ.17 లక్షలకు కొనుగోలు చేసింది. ఇది దేశవాళీ టోర్నీల్లో ఆటగాళ్ల ప్రదర్శనకు ఫ్రాంచైజీలు ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది.ఇతర కీలక ఆటగాళ్లలో రవికిరణ్‌ను పాలమూరు స్ట్రైకర్స్ రూ.13 లక్షలకు, రవితేజను మెదక్ జట్టు రూ.12 లక్షలకు, అమన్ రావును వరంగల్ వారియర్స్ రూ.12 లక్షలకు కొనుగోలు చేశాయి. తనయ్ త్యాగరాజన్ (రంగారెడ్డి), ప్రగ్యాన్ రెడ్డి (పాలమూరు), అజయ్‌దేవ్ గౌడ్ (హైదరాబాద్), మహ్మద్ ఆర్ఫాజ్ అహ్మద్ (నల్గొండ), అభిరత్ రెడ్డి (హైదరాబాద్) వంటి ఆటగాళ్లు రూ.11 లక్షల చొప్పున ధర పలికారు. మరో ఐకాన్ ప్లేయర్ తన్మయ్ అగర్వాల్‌ను కరీంనగర్ డైమండ్స్ రూ.8 లక్షలకు సొంతం చేసుకుంది.ప్రముఖ ఆక్షనీర్ చారు శర్మ ఆధ్వర్యంలో ఈ వేలం ప్రక్రియ ప్రొఫెషనల్‌గా సాగుతోంది. ఈ లీగ్‌లో మొత్తం 8 జట్ల మధ్య 21 రోజుల పాటు 32 మ్యాచ్‌లు జరగనున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం ఈ టోర్నమెంట్‌కు వేదిక కానుంది. ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు చూపిస్తున్న ఆసక్తి, కురిపిస్తున్న కాసుల వర్షం చూస్తుంటే తొలి సీజన్ టీజీ20 లీగ్ విజయవంతం కావడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆఫ్ఘన్‌తో టెస్టు.. 564 పరుగుల వద్ద భారత్ ఇన్నింగ్స్ డిక్లేర్

ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు భారీ స్కోర్ సాధించింది. రెండో రోజు ఆట రెండవ సెషన్‌లో టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌ను 8 వికెట్ల నష్టానికి 564 పరుగుల భారీ స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. భారత బ్యాటర్లు శుభ్‌మన్ గిల్ (126), కేఎల్ రాహుల్ (101) శతకాలతో కదం తొక్కారు.ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం చేలాయించారు. గిల్, రాహుల్ సెంచరీలతో బలమైన పునాది వేయగా, మిడిలార్డర్‌లోనూ పరుగుల వరద కొనసాగింది. రిషభ్ పంత్ (81), సాయి సుదర్శన్ (81) అర్ధశతకాలతో రాణించి జట్టు స్కోరును మరింత పెంచారు. వాషింగ్టన్ సుందర్ 52 పరుగులతో అజేయంగా నిలిచాడు.మహ్మద్ సిరాజ్ 12 బంతుల్లోనే 22 పరుగులు చేయడం విశేషం. అందులో 4 ఫోర్లు, 1 సిక్సు ఉండడం సిరాజ్ దూకుడుకు నిదర్శనం. కొత్త కుర్రాడు మానవ్ సుతార్ 2 ఫోర్లు, 2 సిక్సుల సాయంతో 28 పరుగులు చేశాడు. భారత బ్యాటర్లు విజృంభించినప్పటికీ, ఆఫ్ఘనిస్థాన్ బౌలర్ మహ్మద్ సలీం సఫీ తన అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. భారత ఇన్నింగ్స్‌లో ఏకంగా 6 వికెట్లు పడగొట్టాడు. అయినప్పటికీ భారత జట్టు భారీ స్కోరు సాధించడాన్ని అడ్డుకోలేకపోయాడు.



మన దునియా

మన అక్షరం – మన ప్రపంచం

## వచ్చేస్తోంది బిగ్ బాస్ 10.. నాగార్జున 'దశావతారం' ప్రోమో వచ్చేసింది!




బుల్లితెరపై అత్యంత ప్రేక్షకాదరణ పొందిన రియాలిటీ షో 'బిగ్ బాస్ తెలుగు' పదో సీజన్‌తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమైంది. ఇప్పటికే తొమ్మిది సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ షో, ఇప్పుడు ఒక మైలురాయి లాంటి పదో సీజన్‌లోకి అడుగుపెడుతోంది. కింగ్ నాగార్జున మరోసారి హోస్ట్‌గా వ్యవహరిస్తున్న ఈ ల్యాండ్‌మార్క్ సీజన్‌కు 'దశావతారం' అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్‌ను పరిచయం చేస్తూ స్టార్ మా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ అధికారిక ప్రోమోను విడుదల చేశాయి.

**ఏమిటీ 'దశావతారం' కాన్సెప్ట్?**

తాజాగా విడుదలైన ప్రోమోలో హోస్ట్ అక్కినేని నాగార్జున సరికొత్త స్టైలిష్ లుక్‌లో కనిపించారు. పదో సీజన్ కావడంతో, ఈ పదేళ్ల ప్రయాణాన్ని గుర్తుచేస్తూ పది రకాల సరికొత్త అవతారాలతో వినోదం, డ్రామా, ట్విస్టులు అంతకుమించి ఉంటాయని నాగార్జున హింట్ ఇచ్చారు. ఈ ప్రోమో ద్వారా షోపై అంచనాలను భారీగా పెంచే ప్రయత్నం చేశారు. ఈ ప్రత్యేకమైన సీజన్ కోసం బిగ్ బాస్ హౌస్‌ను కూడా గతంలో కంటే వినూత్నంగా తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం.

**కంటెస్టెంట్ల వేట షురూ**

ప్రస్తుతం బిగ్ బాస్ నిర్వాహకులు పదో సీజన్ కోసం కంటెస్టెంట్ల వేటలో నిమగ్నమయ్యారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, బుల్లితెర నటీనటులు, కొంతమంది వివాదాస్పద సెలబ్రిటీలను సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా ఈ సీజన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మొత్తంమీద, 'దశావతారం' కాన్సెప్ట్‌తో బిగ్ బాస్ 10పై భారీ అంచనాలే ఉన్నాయి. అయితే, కేవలం ప్రోమోలకే పరిమితం కాకుండా, కంటెంట్‌లో కూడా కొత్తదనం చూపిస్తేనే ఈ ల్యాండ్‌మార్క్ సీజన్ విజయవంతం అవుతుందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు.

## 'పెద్ది' మూవీ కెమెరా యాంగిల్స్‌పై జాన్వీ కపూర్ అప్పుడే అభ్యంతరం?..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటించిన స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' (ౡవసఎఱ) బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో దూసుకుపోతున్నప్పటికీ, సినిమాను చుట్టుముట్టిన వివాదాలు మాత్రం తగ్గడం లేదు. జూన్ 4న విడుదలైన ఈ చిత్రం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 150 కోట్లకు పైగా వసూలు చేసి రికార్డు సృష్టించింది. కానీ, ఈ చిత్రంలో జాన్వీ కపూర్ పోషించిన 'అచ్చియ్యమ్మ' పాత్రను కేవలం గ్లామర్ కోణంలో, అసభ్యకరమైన కెమెరా యాంగిల్స్‌తో చూపించారంటూ నెటిజన్లు మండిపడుతున్నారు.ఈ వివాదం ఇలా ఉంచితే, తాజాగా జాన్వీ కపూర్ అభిమానుల పేజీల ద్వారా కొన్ని ప్రైవేట్ చాట్ స్క్రీన్‌షాట్లు, వీడియోలు బయటకు రావడం సంచలనం సృష్టిస్తోంది. గతేడాది అక్టోబర్ 30 నాటివిగా భావిస్తున్న ఈ సందేశాల ప్రకారం.. షూటింగ్ సమయంలోనే జాన్వీ కపూర్ కొన్ని వివాదాస్పద షాట్స్‌ను తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. "నా చెస్ట్, నడుము భాగాలను ఫోకస్ చేసే షాట్స్ (చీశీ ఎఎ ఖఅస ఝఱఅర్ ంష్ట్రశీం) వద్దని నేను ముందే దర్శకుడికి చెప్పాను" అని జాన్వీ ఆ చాట్‌లో పేర్కొంది. అంతేకాకుండా, తోటి నటుడు రామ్ చరణ్ ఈ విషయంలో తనకు అండగా నిలిచారని, సదరు కెమెరా యాంగిల్స్ తీయవద్దని దర్శకుడిని గట్టిగా మందలించారని ఆ చాట్స్‌లో పేర్కొంది. "రామ్ సార్ చాలా మంచివారు, ఈ ఇండస్ట్రీలోనే ఆయన బెస్ట్" అని ఆమె పేర్కొన్నట్లు లీకైన చాట్స్ చెబుతున్నాయి. అయితే, ఈ స్క్రీన్‌షాట్లపై జాన్వీ కపూర్ కానీ, రామ్ చరణ్ కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.

దర్శకుడు బుచ్చిబాబు బహిరంగ క్షమాపణలు

ఈ వివాదం తీవ్రరూపం దాల్చడంతో 'ఉప్పెన' ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ క్షమాపణలులు చెప్పారు. "ఒక సినిమా ఎప్పుడూ ప్రేక్షకులను అలరించాలి, ఉత్తేజపరచాలి అంతే తప్ప ఎవరినీ అసౌకర్యానికి లేదా అవమానానికి గురిచేయకూడదు. 'పెద్ది' చిత్రంలోని కొన్ని సన్నివేశాలపై వస్తున్న విమర్శలను మేము తీవ్రంగా పరిగణించాం. తెరపై, నిజ జీవితంలో నాకు మహిళల పట్ల అపారమైన గౌరవం ఉంది. ఏ పాత్రనూ తక్కువ చేసి చూపించడం మా ఉద్దేశం కాదు. ప్రేక్షకుల సెంటిమెంట్లను గౌరవిస్తూ, వివాదాస్పదమైన ఆ భాగాలను తక్షణమే రీ-ఎడిట్ (మార్పులు) చేయాలని నిర్ణయించాం" అని ఆయన ఎక్స్ వేదికగా స్పష్టం చేశాడు. ఈ లీకైన చాట్స్‌లో జాన్వీ కపూర్ "సౌత్ ఇండస్ట్రీలో ఇలాంటివి తరచూ జరుగుతుంటాయి" అని వ్యాఖ్యానించినట్లు ఉన్న అంశం ఇప్పుడు టాలీవుడ్‌లో కొత్త చర్చకు దారితీసింది. గతంలో 'గేమ్ ఛేంజర్' సినిమాలో కియారా అద్వానీ పాత్రపై వచ్చిన విమర్శలను కూడా అభిమానులు ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.





## అలాంటి పాత్రలకు మమ్మల్ని ఎందుకు నిందిస్తారు?: డింపుల్ హయతి ఆవేదన

**తప్పు నటీమణులది కాదు, దర్శకనిర్మాతలు, వ్యవస్థదేనని వ్యాఖ్య**

**వచ్చిన అవకాశాలతోనే పైకి రావాలని ప్రయత్నిస్తామని వెల్లడి**

**హీరో ప్రాధాన్యమున్న కథల్లో నటీమణులకు స్వేచ్ఛ ఉండదని ఆవేదన**

**మనకు మంచి సినిమాలు, మెరుగైన అనుభవాలు అవసరమని పిలుపు**

టాలీవుడ్ నటి డింపుల్ హయతి సినీ పరిశ్రమలో హీరోయిన్లకు ఇస్తున్న పాత్రలపై, వారిని నిందించే ధోరణిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బలహీనమైన పాత్రలు చేసినందుకు నటీమణులను నిందించడం సరికాదని, అసలు తప్పు అలాంటి పాత్రలే అమ్ముడవుతాయని నమ్మే వ్యవస్థది, దర్శకనిర్మాతలదని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. 'పెద్ది'లో జాన్వీ కపూర్ వంటి స్టార్ హీరోయిన్ కు ఇచ్చిన పాత్రపై తీవ్ర విమర్శలు వస్తున్న నేపథ్యంలో డింపుల్ హయతి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి."ఈ రోజు మనం నటీమణుల పాత్రలు ఎలా రాస్తున్నారు అనే దాని గురించి మాట్లాడుకుంటున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఒక పాత్ర చేసిన తర్వాత వెంటనే ఆ నటిని నిందించే ధోరణి కనిపిస్తోంది. కానీ, దయచేసి నటిని నిందించకండి. వ్యవస్థను, మేకర్స్‌ను నిందించండి. ఎందుకంటే, ఏది అమ్ముడుపోతుందని వారు నమ్ముతారో, అలాంటి పాత్రలనే సృష్టిస్తారు.మేము నటీనటులుగా, మాకు లభించిన అవకాశాల పరిధిలోనే పనిచేస్తాం. వాటితోనే పెద్ద సినిమాలు చేసి, ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరువవ్వాలని ఆశిస్తాం. ఒకవేళ పాత్రలు బలంగా లేకపోతే, ఆ బాధ్యత ఆ పాత్రను పోషించిన నటిపై కాకుండా, ఆ కథను రాసిన రచయితలు, తీసిన దర్శకులపైనే ఎక్కువగా ఉంటుంది.దురదృష్టవశాత్తు, మేము పోషించే పాత్రల వల్ల మమ్మల్ని ఒక మూసలో బంధించేస్తున్నారు. మా పూర్తి నటనను ప్రదర్శించే అవకాశం ఇవ్వకుండానే ఒక ఇమేజ్‌ను కట్టబెడుతున్నారు. అదే హీరో సెంట్రిక్ కథల విషయానికొస్తే, వారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. మనం ఏది చూస్తామో దాన్నే నమ్ముతాం. కానీ, సినిమా నిర్మాణం వెనుక ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఇది ఒక్కరి చేతిలో ఉండే నిర్ణయం కాదు.అయితే, మనందరం కలిసి ఏకగ్రీవంగా ఒక విషయాన్ని చెప్పగలం. మనం ఇంకా మంచి అనుభవాలకు, మెరుగైన చిత్ర నిర్మాణానికి అర్హులం. దాని కోసం అందరం కలిసి నిలబడాలి" అంటూ ట్వీట్ చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com